ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 10-05-2026 పేజీలు : 16

# నిమ్జ్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు

జహీరాబాద్ మే 10 (విజన్ఆంధ్ర): జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.

7 పేజీలో...

# ప్రధానమంత్రి కార్యక్రమాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహించనున్న పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవం, హైదరాబాద్-పనాజీ ఎకానమిక్ కారిడార్‌లోని గుడెబల్లూర్-మహబూబ్‌నగర్ నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన, కాజీపేట-విజయవాడ మల్టీ ట్రాకింగ్ పనులను హైదరాబాద్ హెచ్ఐసీసీ వేదికగా ప్రధానమంత్రి ఆదివారం వర్చువల్‌గా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ కేంద్ర ప్రభుత్వం తరఫున జాతీయ రహదారుల శాఖ రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేశారు.



# కృత్రిమ కాలు, కాలేజీ ఫీజు డిస్కౌంట్.. మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ



చౌటకూరు, మే 09 (విజన్ ఆంధ్ర): చౌటకూరు మండలం పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన మన్నె నర్సింగరావుకు కాలు సర్జరీ అవసరమై, కృత్రిమ కాలు అందించాలని స్థానిక నాయకులు మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వేడుకోలు చేశారు. దీనిపై మంత్రి వెంటనే సానుకూలంగా స్పందించి, కృత్రిమ కాలు అందించే పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే, నర్సింగరావు చిన్న కుమారుడి కాలేజీ ఫీజుల్లో డిస్కౌంట్ లభించేలా అవసర చర్యలు తీసుకుంటానని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన దామోదర్ రాజనర్సింహ, గ్రామీణ ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడమే తమ మొదటి లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటకూరు మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, శివంపేట గ్రామ సర్పంచ్ మల్లికార్జున్ గౌడ్, మైనార్టీ నాయకుడు ఎండీ జావీద్, శివప్రసాద్, చాకలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో చీత ఫోర్స్ మెరుపు దాడులు

## 30లక్షల విలువ చేసే గుట్కా స్వాధీనం..



9 పేజీలో...

# పెద్ద చెరువుపై అధికారుల 'విషం'!

- మంచినీటి చెరువును మురుగు గుంటగా మారుస్తున్న వైనం
- నిజాంపేట్ సర్కిల్ సిఎంసి అధికారుల ఘోర అలసత్వం.. ఆగ్రహంలో బాచుపల్లి ప్రజలు



6 పేజీలో...



## మర్పల్లిలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

మర్పల్లి, ఏప్రిల్ 23 (విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామేశ్వర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు రమేష్ సాగర్, రవీందర్ సాగర్ మాట్లాడుతూ.. పట్టుదలకు, క్రమశిక్షణకు భగీరథ మహర్షి నిదర్శనమని, ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సగర సామాజిక వర్గ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ వేడుకల్లో సంఘం నాయకులు , రమేష్, జ్ఞానేశ్వర్, మహేష్, తులసిదాస్, మల్లేశం, తిరుపతి, నాగరాజ్, హరికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### - బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునెందర్



భూపాలపల్లి జిల్లా మే 09 (విజన్ ఆంధ్ర ) భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి గెలిచిన తరువాత తెలంగాణకు మొదటిసారిగా విచ్చేస్తున్న సందర్భంగా రేపు హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించ తలపెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు భూపాలపల్లి జిల్లా ప్రజలు,పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మీడియా కన్వీనర్ ఊరటి మునేందర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఈ సభకు వస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ వైపు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామల నుంచి బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు,బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

## బీడీ కార్మికుల వేతనాల పెంపుపై సంబరాలు

ముధోల్: 09మే:విజన్ ఆంధ్ర : రాష్ట్రంలో బీడి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేతనం పెంపుపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ముధోల్ శివాజీ బీడీ కంపెనీ యూనియన్ కార్మికులు సీట్లను పంచుకొని సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. హరిత మాట్లాడుతూ బీడీ పరిశ్రమలలో లక్షల మంది బీడీ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. బీడీ కార్మిక సంఘాలకు బీడీ యజమాన్యం తో జరిగిన చర్చల్లో కూలి రేట్లు పెంపుకు ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ నెల నుండి కొత్త వేతనాలు అమలు ఉంటాయని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు కనీస వేతన జీవో, చట్టం, లేబర్ కోడ్ రద్దుకై ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు రవి, భోజన్న,నవీన్, నర్సప్ప,నాగమణి,లక్ష్మణ్, గంగాధర్, కిషన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## వడ దెబ్బ తగిలి మృతి చెందిన రైతు ఓదయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

### బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్,



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కు వరి ధాన్యం తెచ్చిన ఆరేపల్లేకు చెందిన నమిలికొండ,విలాసాగరం ఓదయ్య వడదెబ్బ తగిలి బుధవారం రోజున హాస్పిటల్ లో చనిపోవడం జరిగిందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన వడ్లు ఇంకా మార్కెట్ ఆవరణలోనే ఉన్నాయని,నిబంధనల ప్రకారం వడ్ల తేమ శాతం రావడానికి మూడు రోజులు ఎండలో ధాన్యం ఎండబోస్తూ తీవ్ర అస్వస్థకు గురి కావడం జరిగిందన్నారు. అతని భార్య కూడా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నదన్నారు. మార్కెట్ ఆవరణలో చనిపోతే రైతుకు నిబంధన ప్రకారం ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వవలసి ఉ ంటుందని,ఇట్టి విషయంలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ పాలకవర్గం యుద్ధ ప్రాతిపదికన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. హుస్నాబాద్ లో వ్యవసాయ మార్కెట్ లో కాకుండా మిగతా రెండు సెంటర్లలో ఒక్క వడ్ల గింజ కూడా కొనలేదని ఆరోపించారు. ఒకవైపు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వడ్లలో తేమ శాతం 17% వస్తే వడ్లను 42 కిలోలతో కొనుగోలు చేస్తే మార్కెట్లో చాలావరకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ విషయాలను స్థానిక మంత్రి స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతులు వడ్లను పోసిన వెంటనే కొనుగోలు చేయాలి



లింగాల గణపురం మే 9 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలో కళ్లెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సొసైటీ చైర్మన్ కి టెక్స్టైల్ పార్కులో రైతులు వడ్లను పోసిన వెంటనే కొనుగోలు చేయాలని వినతి పత్రాన్ని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుతూటి దేవదానం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వడ్ల పంటను తీసుకొని వచ్చి టెక్స్టైల్ పార్కులో పోయడం జరిగింది అట్టి వడ్లు పోసి ఇప్పటివరకు 45 రోజులు అవుతున్నది సొసైటీ వారు గత ఐదు సంవత్సరాల నుండి పార్కులో పోసిన వడ్లను కొనుగోలు చేసినారు అదేవిధంగా టెక్స్టైల్ పార్కులో సొసైటీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది కానీ అక్కడ ఒడ్లు వచ్చిన రైతుల వడ్లను ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదు వర్షాకాలం మొదలయ్యే పరిస్థితి ఉంది వర్షాలు కురిస్తే దాన్యం తడిసి పాడైపోయే పరిస్థితి ఉంది రైతులు అప్పు తెచ్చి పంటలను పండించినారు అప్పులు కట్టలేక రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు రైతులు వడ్లను కొనుగోలు చేస్తే కుటుంబ అవసరాలు తీరుతాయని అప్పుల బాధలు పోతాయని ఎంతగానో ఆశపడుతున్నారు కానీ సొసైటీ వారి ఆశలన్నిటిని నిరాశలుగా చేస్తున్నాయి వెంటనే టెక్స్టైల్ పార్క్ లో సెంటర్ ను పునరుద్ధరణ చేసి వడ్లను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు లేనియెడల రైతులను అందరి సమీకరించి సొసైటీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మబ్బు ఉప్పలయ్య గోసంగి శంకరయ్య గండి అంజయ్య అతియా సుల్తానా సిరిగిరి కిష్టయ్య ముగ్గు పోచయ్య సింగరా బోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## రైతులకు కఠిన హెచ్చరిక జోగిపేట సీఐ అనిల్ కుమార్

### - రహదారులపై ధాన్యం నిల్వలు చేస్తే కఠిన చర్యలు

### - రైతులు పంటలు పొలాల్లోనే ఆరబెట్టుకోవాలి



చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర):– జాతీయ రహదారిపై వరి ధాన్యాలు ఆరబోసిన రైతులపై పోలీసులు కఠిన చర్యలు. స్కూటీపై పడి గాయపడిన వ్యక్తి సంఘటనతో జోగిపేట సీఐ అనిల్ కుమార్ వెంటనే యాక్షన్ తీసుకుని, ట్రాక్టర్–డోజర్‌లతో ధాన్య కుప్పలను తొలగించారు. రైతులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. చౌటకూర్ మండల కేంద్రంలోని అపోలో నాందేడ్ 161 జాతీయ రహదారిపై రైతులు వరి ధాన్యాలు ఆస్తమాను ఆరు బోయగా . ఈ రహదారి మీదుగా సంగారెడ్డి నుంచి జోగిపేట వెళ్తున్న ఒక వ్యక్తి స్కూటీపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. ధాన్యం కుప్పల వల్ల రోడ్డు కనిపించక అకస్మాత్తు ప్రమాదానికి దారితీసింది. దీని సమాచారం తెలుసుకున్న జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) అనిల్ కుమార్ వెంటనే స్థలానికి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి, ట్రాక్టర్‌లు, డోజర్‌ల సహాయంతో రహదారి మధ్యలో ఆరబెట్టిన ధాన్య కుప్పలను సైడ్‌కు తొలగించారు. రోడ్డు క్లీన్ చేసి, ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు.

లిరైతులకు సీఐ కఠిన సలహా:లి

ఈ సందర్భంగా సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, “రహదారులపై పంటలు ఆరబోసే రైతులపై మేము కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాము. పంటలు పొలాల్లోనే ఆరబోవాలి. రహదారులపై ఆరబోతే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు తప్పదు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి” అని స్పష్టం చేశారు. రైతులతో మాట్లాడి, భవిష్యత్తులో ఇలాంటి తప్పిదాలు నిరంతరం చేయవద్దని సలహా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో చౌటకూర్ తహసీల్దార్ కిష్టయ్య, సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ రహదారి భద్రతకు, ప్రయాణికుల సురక్షితానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

లిగ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలు సాధారణం:లి

సంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పంటలు కోత తర్వాత రైతులు రహదారులపై ఆరబోవడం సర్వసాధారణం. ఇది రోడ్డు ప్రమాదాలకు దారితీస్తోంది. పోలీసు, రవాణా శాఖలు కలిసి జాగ్రత్తలు పాటించాలని పిలుపునిచ్చాయి.



## పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్

గూడూరు మే 9 (విజన్ ఆంధ్ర): పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మనమందరం అండగా ఉందామని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అన్నారు, శనివారం రోజున గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం వీధికి చెందిన బత్తుల మల్లయ్య ఉపేంద్ర నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా వెళ్లిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ గృహప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మనసున్న మహారాజు పేద ప్రజల ఆశ దీపం డాక్టర్ మురళి నాయక్ గారి చొరవతో పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చి ప్రతి ఆడబిడ్డ కళ్ళల్లో ఆనందాన్ని నింపిన మన కాంగ్రెస్ ప్రభుత్వానికి మనం అందరం అండదండగా ఉందామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్‌లి గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస మల్ల రాములు. తంగళ్ళపల్లి సునీల్. గోపగాని శ్రీను. పంజరబోయిన శ్రీను. పాపాని శ్రీనివాస్. ఊట్ల రాజేష్. షాజహాన్. నాగేల్లి వెంకన్న. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఆటో బోల్తా..

### డ్రైవర్ పరిస్థితి విషమం

చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర ):– చౌటాకూర్ మండల పరిధిలోని నాందేడ్ అకోలా 161 జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురైన ఓ ఆటో డ్రైవర్ గులకల మందు సేవించి ఆటో నడిపినట్లు సమాచారం. ఈ క్రమంలో చౌటాకూర్ సమీపంలో జాతీయ రహదారిపై ఆరబోసిన వరి ధాన్యం కుప్పలను ఢీకొట్టడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది.పరిస్థితి విషమంఈ ప్రమాదంలో ఆటో డ్రైవ్ చేస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలంలో లభ్యమైన ఓ పేపర్‌పై బాధితుడు తన కుటుంబ పరిస్థితుల గురించి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. "తన భార్య మారిత, పిల్లలు అయేషా కుమార్, అక్షయ్ కుమార్‌లను విడిచి ఉండలేను" అంటూ రాసినట్లు సమాచారం. అలాగే తన ఆత్మహత్యకు పలువురు కారణమని కూడా పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## మరో ప్రాణం బలి తీసుకునేలోపు చర్యలు తీసుకోండి

### - బోనకల్ చౌరస్తాలో డివైడర్
### -రింగు ఏర్పాటు చేయాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ డిమాండ్

బోనకల్, మే 09 (విజన్ ఆంధ్ర) : బోనకల్ గ్రామంలో ప్రమాదాలకు కేంద్రంగా మారుతున్న ప్రధాన చౌరస్తాలో వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేయాలని బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం బోనకల్ గ్రామ నివాసి నిమ్మతోట సొందు బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి స్టేట్ బ్యాంకు వైపు రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం అతను ప్రయాణిస్తున్న టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సొందుకు తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోనకల్ ప్రధాన చౌరస్తాలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతున్నప్పటికీ రోడ్డు భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో తరచూ



ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం బాధాకరమని మండిపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ, "ఇంకా ఎన్ని ప్రమాదాలు జరిగితే అధికారులు మేల్కొంటారు.. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే రింగు లేదా డివైడర్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి" అని డిమాండ్ చేశారు. ప్రజలు కూడా ప్రమాదకరంగా మారిన ఈ చౌరస్తాలో శాశ్వత పరిష్కారం కోసం అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు.

## మోడీ సభకు ప్రతి కార్యకర్త అభిమానులు తరలిరావాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 9 : ఈనెల 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మోడీ బహిరంగ సభను జయప్రదం చేయడానికి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో స్థానిక శిశు మందిర్ లో హుస్నాబాద్ భారతీయ జనతా పార్టీ మండల పార్టీ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మూడు రాష్ట్రాల ఘనవిజయం సాధించిన తర్వాత మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వస్తున్నందున హుస్నాబాద్ మండలంలోని ప్రతి గ్రామంనుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు మోడీ అభిమానులు సభకు తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా



కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొమ్మగాని సతీష్, వెల్లదండి రాజేంద్రప్రసాద్, బాణాల జయలక్ష్మి, కుంట మల్లయ్య, జగన్నాథం, పుదరి కిష్టయ్య, సత్యం శ్రీనివాస్ బాలరాజు అరుణ్, సత్యనారాయణ, పిట్టల సంతోష్, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, వంగ శ్రీనివాస్ రెడ్డి, ధన్ సింగ్, ప్రశాంత్, మధు, రవి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి

రాజోలి మే 09( విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలోకు ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, పాలమూరు ఎంపీ. డీకే అరుణమ్మ పిలుపు మేరకు ఈనెల 10 వ తేదిన (ఆదివారం )మధ్యహనం 3 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగే భారీ బహిరంగ సభకు జిల్లా బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మూడవ సారి ప్రధాని బాధ్యత చేపట్టిన తర్వాత మొట్ట మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కాబట్టి మన లక్షలాది మంది తో నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు మన జిల్లా లో ఉన్న 594 పోలింగ్ బూత్స్ ల నుండి ప్రతి పోలింగ్ బూత్ నుండి 15 నుండి 20 వరకు 10,000 మంది కి తగ్గకుండ తరలి రావాలని వారు కోరారు. జిల్లా నుండి ప్రత్యేక రైలు, బస్సులు, తుఫాన్స్ ఉంటాయి అని, స్వంత వాహనాల ద్వారా కు పెద్దయత్తున రాగలరని కోరారు.



ఈ కార్యక్రమం లో రాజోలి మండల అధ్యక్షుడు కనికే శశి కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు సంఘాల సంజీవరెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ వేణుగోపాల్ రెడ్డి, ఐజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, సీనియర్ నాయకుడు ఈసీ ఆంజనేయులు, మండల నాయకులు గోవిందరాజులు, మహేష్, పాపిరెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

## మండల విఓఏల నూతన కార్యవర్గ ఎన్నిక



మర్పల్లి, మే 09 (విజన్ ఆంధ్ర): మండల గ్రామ సంఘాల సహాయకుల (విఓఏ) నూతన మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన విఓఏల సర్వసభ్య సమావేశంలో ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగింది. విఓఏల సంక్షేమం, సంఘటిత వృద్ధి లక్ష్యంగా నూతన బాధ్యులను ప్రకటించారు. మండల కమిటీ అధ్యక్షులుగా కోటమ్మర్పల్లి గ్రామానికి చెందిన కె. నర్సింలు, కార్యదర్శిగా గణపురం గ్రామానికి చెందిన గౌరమ్మ, కోశాధికారిగా కొట్లాపూర్ గ్రామానికి చెందిన బాలకృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సునీత (నర్సాపూర్), మల్లికార్జునగిరి సుమన్ ఎంపికవగా, సహాయ కార్యదర్శిగా మర్పల్లికి చెందిన శకుంతలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. మండలంలోని విఓఏల సమస్యల పరిష్కారానికి, గ్రామ సంఘాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాల విఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అందుకోవచ్చు: ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల,మే 09 (విజన్ ఆంధ్ర): గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే రాష్ట్ర, దేశ స్థాయిలో రాణించే అవకాశాలు అపారంగా ఉన్నాయని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని కేశపల్లి భవ్యను శనివారం ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రూ.10వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. భవ్య సాధించిన ప్రతిభ చేవెళ్ల మండలానికి గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని మరింత కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. విద్యార్థుల విజయాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, సరైన మార్గదర్శకత్వం ఉంటే వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని వివరించారు. విద్యార్థులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ లు బండారు శైలజాఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట...

- స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హనుమంతరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన పాస్టర్స్ ఫెలోషిప్

- గాజులరామారం సీయోను చర్చిలో నియోజకవర్గ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ మీడియా సమావేశంలిలి



కుత్బుల్లాపూర్, మే 09 (విజన్ ఆంధ్ర): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత లభిస్తోందని, వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం గాజులరామారంలోని సీయోను చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్, కంటోన్మెంట్ ఎన్నికల్లో క్రైస్తవ సమాజం ఏకపక్షంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి గెలిపించుకుందని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై వారు హర్షం వ్యక్తం చేశారు: క్రైస్తవ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, ఏటా లక్ష మందికి రూ. 20 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేయడం శుభపరిణామం అన్నారు. క్రైస్తవ మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. చర్చిల పునర్నిర్మాణానికి నిధులు కేటాయించడం, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేలా సహకరించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. క్రైస్తవుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే క్రమంలో వారు ప్రభుత్వ దృష్టికి ఒక ప్రధాన సమస్యను తీసుకువచ్చారు. హెచ్ఎండీఏ (ఎవీణూ) పరిధిలో క్రైస్తవ స్మశాన వాటికలు లేక అంత్యక్రియల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రత్యేకంగా క్రైస్తవ స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ ప్రెస్ మీట్‌లో రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవరెండ్ గోడి శేఖర్, సెక్రటరీ బిషప్ శామ్యూల్, ట్రెజరర్ పాస్టర్ దయానిధి, కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ బాబు, జాయింట్ సెక్రటరీ సిహెచ్ బెల్తాజర్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజశేఖర్ తో పాటు వివిధ డివిజన్ల పాస్టర్లు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో యువజన కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం:నిఖిల్ రెడ్డి, జధీశ్వర్



మర్పల్లి, మే 09 (విజన్ ఆంధ్ర):మర్పల్లి మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మూడవ కార్యవర్గ సమావేశం శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉత్సాహంగా జరిగింది. ఈ సమావేశానికి వికారాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నిఖిల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మండలంలోని పార్టీ పటిష్టతపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో రాణించాలనుకునే యువతకు యువజన కాంగ్రెస్ ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. సంస్థాగతంగా కష్టపడి పనిచేసే వారికి పార్టీలో త్వరగా గుర్తింపు, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మండలంలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని, యువతను రాజకీయాల వైపు ప్రోత్సహించి వారిని నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో , ఉపాధ్యక్షులు నందు, ప్రకాష్, సోషల్ మీడియా విభాగం ప్రతినిధి లింగం, నాయకులు రాజేష్, వీరా రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ, తెలంగాణకు ఇచ్చిన హామీలపై ప్రధాని సమాధానం చెప్పాలి

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 9 : ఏటా 2 కోట్ల ఉద్యోగాలు హామీ ఏమైందని, తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు ఎక్కడని,మోడీ ప్రభుత్వ కార్పొరేట్ రాజకీయాల అసలు ముఖం బయటపడిందని ప్రధాని సమాధానం చెప్పాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ కు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య సిద్దిపేట జిల్లా సమితి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. పదేళ్లుగా తెలంగాణ ప్రజలకు, యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఏఐవైఎఫ్ ఆరోపిస్తోంది. అందుకే ఆదివారం తెలంగాణకు వస్తున్న నరేంద్ర మోదీకీ బహిరంగ లేఖ ద్వారా సమాధానం అడుగుతున్నామన్నారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని అనబేరి సింగిరెడ్డి అమరుల భవన్ లో జరిగిన సమావేశంలో బహిరంగ లేఖ విడుదల చేశారు. ఒకవైపు దేశ యువతకు నరేంద్ర మోడీ 2014 ఎన్నికల సమయంలో ప్రతి



సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. అయితే అధికారిక గణాంకాలు, నిరుద్యోగ సమస్య, ఖాళీ ప్రభుత్వ పోస్టులు, పెరుగుతున్న కాంట్రాక్టు విధానం నేపథ్యంలో ఆ హామీ పూర్తిగా ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారన్నారు. అదే విధంగా తెలంగాణకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 2014 విభజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన ప్రధాన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని ఏఐవైఎఫ్

విమర్శ చేస్తున్నదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ లేదు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లేదు, ఐటి, ఐఐఎం, గిరిజన విశ్వవిద్యాలయాల పూర్తి స్థాయి అభివృద్ధి లేదు, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా లేదు, తెలంగాణ యువతకు భారీ ఉపాధి అవకాశాలు లేవు,తెలంగాణ ప్రజల భావోద్వేగాలను ఉపయోగించుకుని రాజకీయ లాభాలు పొందడం తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి చేసిందేమీ లేదని ఏఐవైఎఫ్

ఆరోపిస్తున్నదన్నారు 2026--27" పేరుతో 29,608 పోస్టులను తగ్గించే నిర్ణయం తీసుకోవడం దారుణమని దీనిని ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బిచ్చల శ్రీనివాస్ వేల్పుల బాలమల్లు చంద్రశేఖర్, యువ మహిళా నాయకురాలు తొందూరి రేవతి, లక్ష్మణ్,నూనె శ్రీకాంత్, సుంక రాజు, బేబీ నిహారిక తదితరులు పాల్గొన్నారు.




## వేసవి తీవ్రతలో ప్రజలకు అండగా లింగంపల్లి పాలకవర్గం

చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండలంలోని పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు లింగంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బేగరి రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో ప్రయాణికులు, గ్రామ ప్రజలు, కార్మికులకు చల్లని తాగునీటిని అందిస్తున్నారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఎండాకాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి రాజు, ఉప సర్పంచ్ ,మరియు వార్డ్ మెంబర్స్ ఎల్ అనిల్ ఎక్స్ మెంబర్స్ జి సాయి గౌడ్ ,సిహెచ్ శీను, గ్రామ పెద్దలు ,టి రాజు, టీ మోహన్, వి లింగయ్య, జి పెంటా గౌడ్, సిహెచ్ నరసింహులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తొర్రూరు పట్టణం లో కృత్రిమ గ్యాస్ కొరత

**ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న తిరుమల భారత్ గ్యాస్ ఏజెన్సీ**

**గృహ వినియోగ గ్యాస్ సిలెండర్ నుండి డొమెస్టిక్ సిలిండర్ కు గ్యాస్ మార్పిడి**

**బ్లాక్ లో 2000 పలుకుతున్న గ్యాస్ సిలిండర్**

**వినియోగ దారుడు బుక్ చేసుకున్న వాటికి బ్లాక్ దందా**

**హోటళ్ల కు పెళ్లిళ్ల కు రెస్టారెంట్ ల కు లేని కొరత**

**గ్యాస్ సప్లై ఆటో వాళ్ల చేతుల్లో**

**సిబ్బందిని మారిస్తే కానీ ప్రజల కష్టాలు తీరవా**



తొర్రూరు మే 09 (విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని తిరుమల భారత్ గ్యాస్ ఏజెన్సీ వారి చేతివాటంతో కృత్రిమ కొరత తో ఇబ్బందులు పడుతున్న తొర్రూర్ ప్రజానీకం. తొర్రూర్ తహసిల్దార్ జి శ్రీనివాసరావు గతంలో వినియోగదారుల సిలిండర్ నుంచి డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకున్న గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోలేని అధికారులు. పట్టణంలో హోటళ్ల కు రెస్టారెంట్లకు,ె ఎళ్లిళ్లకులేని గ్యాస్, కొరత వినియోగదారులకే ఎందుకువస్తుందో, తిరుమలగ్యాస్,యాజమాన్యం సమాధానం చెప్ప లేని ప్రశ్న? ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలనే దురుద్దేశం ఉందా అనే కోణంలో ప్రభుత్వ అధికారులు ఆ కోణం ఆలోచించాలి.బుక్ చేసుకున్న సిలిండర్లను ఆటో బాయ్స్ కి ఒప్పజెప్పడం బుక్ చేసు కొన్న వాళ్లు ఇంట్లో లేరని సమాధానంతో వారి బుక్ చేసుకున్న సిలిండర్లను బ్లాక్ దందాలకు నడిపిస్తున్న సిబ్బంది. తొర్రూర్ గ్యాస్ ఆఫీస్ లో పనిచేసే సిబ్బందిని మారిస్తే కానీ తొరూరులో గ్యాస్ కొరత నివారించలేమని వినియోగదారులు మండిపడుతున్నారు.మండుటెండలో గ్యాస్ సిలిండర్లను మోసుకొచ్చి ఆఫీస్ ముందు పడిగాపులు కాసిన వినియోగదారులకు సిలిండర్లు అందించలేని యాజమాన్యం ,దురుసు ప్రవర్తన తో సిబ్బంది. రక్షకభటు ల పర్యవేక్షణలో గ్యాస్ పర్యవేక్షణ జరిపించటం విడ్డూరం.గ్యాస్ బుక్,చేసుకున్న వినియోగదారులకు మున్సిపల్ అధికారుల నుండి గాని తహసిల్దార్ కార్యాలయం నుండి గాని టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వినియోగదారునికి చేరవేస్తే సమస్య తీరుతుందని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం



బెల్లంపల్లి మే 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జయతార వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల కోసం కృషి చేస్తున్న దుర్గం చిన్నయ్య దంపతులు దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, సీనియర్ నాయకుడు ఎరుకల సుందర్ రావు, కౌన్సిలర్లు ఆసాది మధు, తిరుమలవాసు, నాయకులు ఖలీం, ఖలీల్, చాంద్ పాషా, ఆకుల సాయి, బత్తుల క్రిష్ఠల్, కుడికాళ్ల రవితేజ, అరవింద్, బెడ్డల మహేందర్, గోమాస వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలి

**-- మాజీ ఎమ్మెల్యే రాజయ్య**



స్టేషన్ ఘన్‌పూర్, మే 09, (విజన్ ఆంధ్ర) : రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిల్పూర్ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ తీరును నిరసిస్తూ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల కావస్తున్నా నేటికీ రైతులకు గన్ని బ్యాగ్స్ ఇవ్వడం లేదని అన్నారు. సరైన సమయంలో ధాన్యం కాంట వేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ, లారీలలో ధాన్యాన్ని తరలించడం లేదని ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసి రైతులకు వారి ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగింది అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను పట్టించు కోకుండా చోద్యం చూస్తున్నారన్నారని తెలిపారు. శుక్రవారం శివునిపల్లిలో వరి ధాన్యం దగ్గరికి వెళ్లి వచ్చి ఎండ దెబ్బ తగిలి ఒక రైతు మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి రైతు మేళాలో సంబరాలు చేసుకుంటున్నాడని ఆరోపించారు. వారం రోజుల లోపు ధాన్యం మొత్తం కొనుగోలు చేయకపోతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు మాలోతు రమేష్ నాయక్, కేసిరెడ్డి మనోజ్ రెడ్డి, బత్తుల రాజన్ బాబు, వలెందర్ రెడ్డి, రాజారపు రంజిత్, నారగోని రాజు, పిట్టల మహేందర్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువుపై అధికారుల 'విషం'!

*- మంచినీటి చెరువును మురుగు గుంటగా మారుస్తున్న వైనం*

*- నిజాంపేట్ సర్కిల్ సిఎంసి అధికారుల ఘోర అలసత్వం.. ఆగ్రహంలో బాచుపల్లి ప్రజలు*

బాచుపల్లి, మే 9 : (విజన్ ఆంధ్ర); ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారుతోంది. బాచుపల్లి ప్రాంతంలోని సుమారు 50 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్వచ్ఛమైన 'పెద్ద చెరువు' నేడు అధికారుల ఉదాసీనత వల్ల మురుగు కూపంగా రూపాంతరం చెందుతోంది. నిజాంపేట్ సర్కిల్ జవీజ ( సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్) అధికారుల ఘోరమైన అలసత్వం, ఇంజనీరింగ్ విభాగం వైఫల్యం కారణంగా వేల గ్యాలన్ల డ్రైనేజీ నీరు నేరుగా చెరువులోకి చేరుతోంది. దీనిపై సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికారుల తీరును ఎండగట్టారు.

అలసత్వానికి పరాకాష్ట.. ఐదుసార్లు పగిలిన మాన్‌హోల్స్!

గత ఏడాది సెప్టెంబర్ నుండి నేటి వరకు దాదాపు ఐదు సార్లు డ్రైనేజీ లైన్లు పగిలిపోయి మురుగు నీరు ఉధృతంగా చెరువులోకి ప్రవహించింది. ప్రతిసారీ స్థానిక ప్రజలు మొరపెట్టుకున్నా, సామాజిక కార్యకర్తలు ఫిర్యాదు చేసినా సిఎంసి అధికారుల తీరులో కనీస చలనం రావడం లేదు. తాత్కాలికంగా ప్యాచ్ వర్క్ పనులు చేసి చేతులు దులుపుకోవడం వల్ల, కొద్దిరోజులకే మళ్లీ డ్రైనేజీ ఉప్పొంగి చెరువును ముంచెత్తుతోంది. అధికారుల ఈ తాత్సారం వల్ల ఒకప్పటి మంచినీటి వనరు, నేడు నల్లటి మురుగు నీటితో భయంకరమైన దుర్వాసన వెదజల్లుతోంది.

ప్రజారోగ్యం గాలిలో.. భూగర్భ జలాలు కలుషితం

చెరువులోకి మురుగు నీరు కలవడం వల్ల పర్యావరణమే కాకుండా, ప్రజారోగ్యం కూడా తీవ్ర ప్రమాదంలో పడిందని ఆకుల సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. భరించలేని దుర్వాసన: చెరువు పరిసర కాలనీల ప్రజలు కనీసం ఊపిరి తీసుకోలేనంతగా కంపు కొడుతోంది. పెరుగుతున్న వ్యాధులు: నిలిచిన మురుగు నీటి వల్ల దోమలు ప్రబలి డెంగ్యూ, మలేరియా వంటి భయంకర వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. విషతుల్యమైన భూగర్భ జలాలు: డ్రైనేజీ నీరు భూమిలోకి ఇంకిపోవడం వల్ల సమీపంలోని బోరు బావుల నీరు కూడా కలుషితమై విషంగా మారుతోంది.

కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు డిమాండ్!

ఈ దారుణ పరిస్థితికి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారుల బాధ్యతారాహిత్యమే ప్రధాన కారణమని ఆకుల సతీష్ ఘాటుగా విమర్శించారు. సమస్య పదే పదే తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారం చూపడంలో సిఎంసి అధికారులు ఎందుకు వెనకాడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఇది అధికారుల అసమర్థతేనని ఆయన నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ డిమాండ్లు కొన్ని డిమాండ్లు చేశారు. పాతబడిన డ్రైనేజీ నెట్‌వర్క్‌ను పూర్తిగా పునర్నిర్మించి, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. విధి నిర్వహణలో ఘోరంగా విఫలమై, పర్యావరణాన్ని నాశనం చేస్తున్న అధికారులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు. చెరువులోకి మురుగు నీరు వెళ్లకుండా డైవర్షన్ పనులు చేపట్టి, చెరువును శుద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని చెప్పారు. "మున్సిపల్ అధికారులు తమ అలసత్వాన్ని వీడి తక్షణమే స్పందించకపోతే, బాచుపల్లి ప్రజలతో కలిసి నిజాంపేట్ సర్కిల్ సిఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని ఆకుల సతీష్ హెచ్చరించారు.

# వేసవి తీవ్రతలో ప్రజలకు అండగా లింగంపల్లి పాలకవర్గం




చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండలంలోని పరిధిలోని లింగంపల్లి గ్రామంలో మండుతున్న ఎండలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు లింగంపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బేగరి రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో ప్రయాణికులు, గ్రామ ప్రజలు, కార్మికులకు చల్లని తాగునీటిని అందిస్తున్నారు. వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. ఎండాకాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి రాజు, ఉప సర్పంచ్ ,మరియు వార్డ్ మెంబర్స్ ఎల్ అనిల్ ఎక్స్ మెంబర్స్ జి సాయి గౌడ్ ,సిహెచ్ శీను, గ్రామ పెద్దలు ,టి రాజు, టీ మోహన్, వి లింగయ్య, జి పెంటా గౌడ్, సిహెచ్ నరసింహులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

స్టేషన్ ఘన్‌పూర్, మే 09, (విజన్‌ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని పాముునూరు గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన అనసూయమ్మ మరణించారు. విషయం తెలుసుకున్న మానవ సేవే మాధవ సేవ అసోసియేషన్స్ బాధ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపత్ రెడ్డి మానవ సేవే మాధవ సేవ బాధ్యులు డాక్టర్ పొన్న భీరయ్య, శివ, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

## - సర్పంచ్ మద్దెల వనజ స్వామి

దౌల్తాబాద్,మే 9 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలోని డబుల్ బెడ్రూం కాలనీలో సీఆర్ఆర్, ఎస్సీపీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ మద్దెల వనజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. కాలనీలో వర్షాకాలంలో బురద సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీసీ రోడ్డు నిర్మాణంతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల అభివృద్ధికి నిధులు మంజూరు అవుతున్నాయని



తెలిపారు. పనులను నాణ్యతతో నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాచిన్‌పల్లి సర్పంచ్ బొక్కల నాగరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్,వార్డు సభ్యులు దుర్గని నర్సింలు,దుద్దేద లక్ష్మి,సట్ట లింగం,మంత్రి కర్ణాకర్,నల్ల నరేష్, మద్దెల మల్లేశ్,తిరుపతి రెడ్డి,దుర్గని జీవయ్య, సురంపల్లి నాగరాజు, సూరంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిమ్జ్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు

జహీరాబాద్ మే 10 (విజన్‌ఆంధ్ర): జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, ఎక్విప్మెంట్‌ను పెంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. శనివారం జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. వీరారెడ్డితో కలిసి జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నిమ్జ్ పరిధిలోని భూముల అభివృద్ధి, భూసేకరణ ప్రస్తుత స్థితి, పెండింగ్ సమస్యలు, స్వాధీనం చేసుకున్న భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిమ్జ్ భూముల మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఇప్పటివరకు సేకరించిన భూములు, ఇంకా సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించి పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. సేకరించిన భూములకు పూర్తి స్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీరారెడ్డి, జోనల్ మేనేజర్ విఠల్, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీవో దేవూజ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఫార్మసీ కళాశాలలో ముగిసిన ఫెస్ట్

చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర ) :- మండలం పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఫార్మసీ కళాశాలలో నిర్వహిస్తున్న మెడోవా - 2026 ఫెస్ట్ ఉత్సవాలు శనివారం ముగిసాయి. ఫార్మసీ కళాశాల వార్షికోత్సవంలోని భాగంగా విద్యార్థులు మూడు రోజుల పాటు టెక్ ఫెస్ట్, స్పోర్ట్ డే వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్గాన్ ఫార్మ డైరెక్టర్ డాక్టర్ బిక్కుమల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులతో అవకాశాలు, నూతన పోకడాలు ఫార్మసిస్టులకు ఉన్న ఉద్యోగ అవకాశాలపై వివరించారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రాజు, ఫార్మసీ కళాశాల



ప్రిన్సిపాల్ సునీత రెడ్డి, అజిత, సర్పంచులు నంది కంటి రామచంద్ర రెడ్డి, చంటి గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచిన రాసకట్ల శ్రీనివాస్ కుటుంబం

బెల్లంపల్లి మే 9 విజన్ ఆంధ్ర

బెల్లంపల్లి పట్టణంలోని నం.2 ఇంక్లైన్‌కు చెందిన రాసకట్ల శ్రీనివాస్ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రజిత కుటుంబ సభ్యులను పరామర్శించి నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఆమె సూచనలకు స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించి మహోన్నత నిర్ణయం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషన్ ప్రదీప్ నేత్ర సేకరణ ప్రక్రియలో సేవలు అందించారు. తీవ్ర విషాదంలోనూ మరొకరికి చూపు అందించాలనే మనసుతో ముందుకొచ్చిన రాసకట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రజిత ప్రత్యేకంగా అభినందించారు.



నేత్రదానం మహాదానం సందేశాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి
6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రజిత

ఈ సందర్భంగా 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి రజిత మాట్లాడుతూ, "నేత్రదానం మహాదానం అనే గొప్ప సందేశాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఒక మనిషి మరణానంతరం చేసిన నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు వెలుగును అందించవచ్చు. బాధలో ఉన్నప్పటికీ రాసకట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో గొప్పది, ఆదర్శప్రాయమైనది. వారి సేవాభావం సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు.

మనిషి జీవితం ముగిసినా, అతని చూపు మరొకరి జీవితంలో వెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంపొందించుకొని, స్వచ్ఛందంగా ముందుకు రావాలి. నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో కొత్త ఆశలు నింపవచ్చు అని ఆమె పేర్కొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి మే 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం గురజాల గ్రామపంచాయతీకి చెందిన ములుగురి సురేందర్ కుమార్తె వివాహం శుక్రవారం బూదే గెస్ట్ హౌస్‌లో వైభవంగా జరిగింది.
ఈ వివాహ వేడుకకు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారూకూరి రాంచందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో కాసిపేట మాజీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, గురజాల సర్పంచ్ వంగ రామన్న, లంబాడి తండ సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, బుచ్చయ్యపల్లి సర్పంచ్ జాడి మహేష్, ఆరేపల్లి సురేష్, తోట నరేష్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాలు యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మంగపేట మే 09 (విజన్ ఆంధ్ర) : పూర్వ విద్యార్థుల దాతృత్వంతో సహచర స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలన్న సదుద్దేశంతో రూ 41,500 లు స్నేహితుని కుమార్తె పేరున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి పత్రాన్ని పాపారావు భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పొదుమూరు గ్రామానికి చెందిన బద్ది పాపారావు గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. స్నేహితుడి కుటుంబానికి భరోసా కల్పిస్తూ పూర్వ విద్యార్థులు శనివారం బద్ది పాపారావు కుటుంబాన్ని కలిసి సాయం అందించడమే కాకుండా స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటుకున్నారు. స్నేహితుల సేవా భావాన్ని గ్రామస్థులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విభూది అమరలింగం కంకటి శరత్ కోడం నరేష్ , ఈసంపల్లి సురేందర్ చల్ల రాంకీ సాయిని రాము , షేక్ అజ్మత్ , సోడే భూపతి బొమ్మనపోయిన శివకృష్ణ నరేష్ తోటి మిత్రులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణానికి జనగణన కీలకం

### - సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందినప్పుడే ప్రజల అవసరాలను సరిగ్గా గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.
ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. జనగణనలో పాల్గొనడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జనగణన నిర్వహణ విభాగం డైరెక్టర్ శ్రీనివాస్



రెడ్డి, కంటోన్మెంట్ కార్యాలయ సూపరిండెంట్ వెంకటరమణ, రెవెన్యూ సూపరిండెంట్ నవాబ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, అమీనుద్దీన్, భాగ్యనందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

టేకులపల్లి, విజన్ ఆంధ్ర మే 9: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లో 33 కేవీ విద్యుత్ లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ కట్టింగ్) పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఈరోజు అనగా మే 10 ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పలు ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.
కోయగూడెం ఫీడర్, మద్రాస్ తండా ఫీడర్, రావులపాడు ఫీడర్, కిష్టారం ఫీడర్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉండనున్నదని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, విద్యుత్ శాఖ పనులకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం మా బాధ్యత

**- దేవర సమతవెంకట్‌రెడ్డి**

**- 12వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కారం**

చేవెళ్ల,మే 09 (విజన్ ఆంధ్ర): ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మున్సిపాలిటీ ప్రధాన బాధ్యత అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు మల్కాపూర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషాఅనంతరెడ్డి ఆధ్వర్యంలో శనివారం కొత్త బోరు మోటర్ వేయించి ప్రారంభించారు. దీంతో స్థానికులకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సమత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. కొత్త బోరు మోటర్ ఏర్పాటుతో తమ సమస్యకు పరిష్కారం లభించిందని స్థానికులు



ఆనందం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ మనీషాఅనంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ మాధవియాదిరెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజఆగిరెడ్డి, స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి, యాదిరెడ్డి, జిలాని, సద్దాం, భుజంగారెడ్డి, రాజు, శ్రీశైలం, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగినుల ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ పట్టుబడ్డ కంప్యూటర్ ఆపరేటర్ మహేష్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయంలో పనిచేసే విద్యుత్ కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు.అతడు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అన్న విషయం మరిచిపోయి తన కుటుంబంలో కూడా మహిళలు ఉన్నారన్న ఆలోచన కూడా లేకుండా మహిళా సమాజం పట్ల కనీస గౌరవం లేకుండా తనతో పని చేస్తున్న తోటి మహిళ ఉద్యోగులను మహిళా ఉద్యోగుల ఫోటోలను మార్ఫింగ్ చేస్తూ శునకానందం పొందుతూ వేధింపులకు గురిచేశాడు.అనుకోకుండా తోటి మహిళా ఉద్యోగిని తన కంప్యూటర్ లో చూడడంతో కంప్యూటర్ ఆపరేటర్‌ను మహిళా ఉద్యోగుల ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న నీచపు బుద్ధి బయటపడింది. దీంతో తోటి ఉద్యోగినులు విద్యుత్ డిఈకి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.వెంటనే పోలీసులు నీచుడు మహేష్ ని అరెస్ట్ చేశారు. ఈ




ఘటన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో వెలుగుచూసింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎర్రబెల్లికి చెందిన మహేశ్ విద్యుత్ శాఖలో ఆర్టిజన్ కార్మికుడిగా చేరి, కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. మహిళా ఉద్యోగుల ఫొటోలను సేకరించి వాటిని మార్ఫింగ్ చేస్తున్నాడు.కార్యాలయంలో కంప్యూటర్‌లో తన వాట్సాప్ అకౌంట్ లాగిన్‌లోనే ఉండిపోవడంతో తోటి ఉద్యోగులు ఫొటోలను గుర్తించారు. బాధితులు షీ టీమ్స్‌ను ఆశ్రయించగా, వారి సమాచారంతో పోలీసులు కార్యాలయంపై దాడి చేసి మహేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతను వాడుతున్న కార్యాలయ కంప్యూటర్‌తో పాటు ఇంట్లోని పర్సనల్ కంప్యూటర్‌ను కూడా సీజ్ చేశారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించిన మహేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మార్ఫింగ్ ఫోటోల విషయంలో ఇంకా ఎవరి పాత్రనైనా ఉందా ఎవరికైనా చేరవేశాడా అని దానిపై లోతుగా విచారణ జరపాలని మహిళలు కోరుతున్నారు. కంప్యూటర్లలోని డేటాను పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలోనే మహిళా ఉద్యోగులకు భద్రత లేకపోవడం అవమానకరమని, ఇలాంటి నీటుడికి కఠినంగా శిక్షించాలని తోటి మహిళా ఉద్యోగులు స్థానిక మహిళలు కోరుతున్నారు.



## పదిహేను తులాల బంగారం నగదు పోగొట్టుకున్న భక్తురాలు తిరిగి అప్పగించిన ఆలయ సిబ్బంది

### నిజాయితీ చాటిన ఎల్లమ్మ ఆలయ సభ్యులు, సిబ్బంది

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆలయంలో నిజాయితీకి నిదర్శనమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం రోజున గంప మౌనిక అనే భక్తురాలు ఎల్లమ్మ జాతర సందర్భంగా ఆలయ దర్శనానికి వచ్చిన సందర్భంలో వచ్చిన సమయంలో తన బ్యాగ్‌ను ఆలయ ప్రాంగణంలో మరిచిపోయింది.ఆ బ్యాగ్‌లో సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, రూ.15 వేల నగదు ఉన్నట్లుతెలిసింది. బ్యాగ్‌ను గుర్తించిన ఆలయ డైరెక్టర్లు, సిబ్బంది వెంటనే భద్రపరిచి సంబంధిత భక్తురాలిని గుర్తించి తిరిగి అప్పగించారు.అమూల్యమైన బంగారం, నగదు ఎలాంటి ఆశలు లేకుండా భద్రంగా అప్పగించిన ఆలయ డైరెక్టర్లు, సిబ్బందిపై భక్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. వారి నిజాయితీకి స్థానికులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## బోధన్ లో చీత ఫోర్స్ మెరుపు దాడులు...

### 30లక్షల విలువ చేసే గుట్కా స్వాధీనం..

బోధన్, మే09 (విజన్ ఆంధ్ర) : గుట్కాపై చీత ఫోర్స్ మెరుపు దాడులు చేశారు. శనివారం చేపట్టిన దాడిలో అందజా 30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసునున్నట్లు పోలీస్ కమీషనర్ సీపీ సాయి చైతన్య వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు సి.సి.ఎస్. ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్స్ భోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆచన్‌పల్లి గ్రామంలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.కె.జి.ఎన్.షాప్ డంప్‌తో పాటు మటన్ షాప్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలు, రవాణాపై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. కు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

### మండలంలో బద్రిగూడ గ్రామంలో

## డిసిఎంఎస్ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల పర్యటన..

### - రైతుల సమస్యలు తెలుసుకున్న తహసీల్దార్ నామాల కిష్టయ్య....

చౌటకూర్ మే 09 ( విజన్ ఆంధ్ర ) చౌటకూర్ మండల పరిధిలోని మండల తహసీల్దార్ నామాల కిష్టయ్య అక్మిక పర్యటన మండలంలోని డిసిఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఐకెపి , డిసిఎంఎస్ కేంద్రాలకు పర్యవేక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో 12 కొనుగోలు కేంద్రాలను స్వయంగా పరిశీలించి, అక్కడి రైతులతో మాట్లాడారు.పర్యటనలో రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు, తర్పలిన్ వాడకం, తూకం పరికరాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, కేంద్రాల వసతి సౌకర్యాలు, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకుని, అవసర నిర్దేశనాలు జారీ చేశారు.తహసీల్దార్ మాట్లాడుతూ, "ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలి. ఎండ తీవ్రతను బట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రైతుల సౌకర్యం కోసం అందరూ ప్రాధాన్యత చూపాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జులు, రైతులు వడ్డే కిష్టయ్య, చింత



బాల్ రాజు, బైరు రాజు, జైపాల్, చింత మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటన ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి పెట్టాలని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి పై ఫోక్సో కేసు నమోదు...?

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కేంద్ర మంత్రి బండి సంజయ్, కుమారుడు బండి భగీరథ్ పై ఫోక్సో కేసు నమోదు అయినట్లు తెలుస్తోం ది, తనతో బలవంతం గా మద్యం తాగించి అత్యాచారం చేశాడని బండి భగీరథ్ పై 17 ఏళ్ల మైనర్ బాలిక ఫిర్యాదు చేసింది, శుక్రవారం రాత్రి బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధా రంగా హైదరాబాద్ బషీరాబాద్, పోలీసు లు కేసు నమోదు చేసినట్లు సమాచారం. నగరంలోని మోహినా బాద్ ఫామ్ హౌస్ లో ఏప్రిల్ 31న ఈ ఘట న జరిగినట్లు మైనర్ బాలిక ఫిర్యా దులో పేర్కొంది. అయితే మొదట మంత్రి కొడుకు పై కేసు నమోదు చేయడానికి పోలీసులు నిరాకరించి నట్లు తెలుస్తోంది, బాలిక తల్లిదండ్రులు గట్టిగా పట్టుపట్టడం తో చివరికి పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

**బండి సంజయ్ కుమారుడు భగీరథ్ మరో వాదన..!**

ఆ అమ్మాయి కుటుంబం తనపై అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్‌మెయిల్ చేయడం మొదలు పెట్టిందని భగీరథ్ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పెళ్లి చేసు కోకపోతే వేధింపుల కేసు పెడతామని బెదిరించారు. అంతేకాకుండా భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేశారు.



భయంతో నేను ఇప్పటికే వారి తండ్రికి రూ. 50 వేలు ఇచ్చా ను. అయినప్పటికీ వేధింపులు తగ్గలేదు. రూ. 5 కోట్లు ఇవ్వక పోతే బాలిక తల్లి ఆత్మహత్య చేసు కుంటుందని నన్ను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు" అని ఆయన ఫిర్యాదులో వివరించారు.

ప్రస్తుతం పోలీసులు ఇరువర్గాల ఫిర్యాదు లను స్వీకరించి విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో మరిన్ని నిజానిజాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా బొడ్రాయి విగ్రహ ఊరేగింపు

లికుకునూరుపల్లి, మే 09,విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ట ఉత్సవాలు అత్యంత ఘనంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం పెద్దమ్మ తల్లి ఆలయం నుండి నూతన బొడ్రాయి విగ్రహాన్ని వాహనంపై గ్రామ పర వీధుల గుండా వైభవంగా ఊరేగించారు. భక్తులు మంగళ హారతులు, జల్ల కడవలతో విగ్రహానికి ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు గణపతి పూజా, పుణ్యావాచనం , కంకణదారణ, జలాధివాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, మాజీ సర్పంచ్లు కాసం నవీన్ కుమార్, ఐలం యాదవ్, మాజీ ఎంపిటీసీలు ఇండ్ల కనకయ్య, భూరమైన భూములు గౌడ్, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్ పుత్రులు మహారాణా ప్రతాప్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### - ఆర్ బి ఓ ఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.

### -ఘనంగా మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలు.

తాండూరు, మే 9 (విజన్ ఆంధ్ర) రాజ్ పుత్రులు మహారాణా ప్రతాప్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ బి ఓ ఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో రాజ్ పుత్ సమాజం ఆధ్వర్యంలో మహారాణా ప్రతాప్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖాజాపూర్ సమీపంలో గల మహారాణా ప్రతాప్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి పట్టణంలోని కాళికాదేవి ఆలయం వినాయక్ చౌక్ పాత కూరగాయల మార్కెట్ గాంధీ చౌక్ మీదుగా భారీ బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం భద్రేశ్వర్ చౌక్ లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్ బి ఓ ఎల్ సి ఈ ఓ బుయ్యని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మహారాణ ప్రతాప్ జయంతి వేడుకలలో ఆయన మాట్లాడుతూ రాజపుత్రులు మహారాణా ప్రతాప్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. మాతృభూమి విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి,



అన్యాయంపై అలుపెరగని పోరాటం చేసిన వీర యోధుడు అని కొనియాడారు. రాజ్ పుత్ సమాజం వారు కోరిన విధంగా వారి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో మాట్లాడి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు,బీసీ కమిషనర్ మాజీ సభ్యులు శుభప్రద్, మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్,బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ నాగారం మల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సమాజ గౌరవ అధ్యక్షులు ఠాకూర్ సుభాష్ సింగ్,ఠాకూర్ సమాజ్ అధ్యక్షులు దిలీప్ సింగ్, జనరల్ సెక్రటరీ శివానంద్ సింగ్, , ఆర్గనైజేషన్ కమిటీ చైర్మన్ రమేష్ సింగ్, వైస్ చైర్మన్ ఉమేష్ సింగ్, సంఘం మాజీ అధ్యక్షులు ఠాకూర్ సూరజ్ సింగ్, దినేష్ సింగ్,యువ దళ్ కన్వీనర్ దీపక్ సింగ్ ఠాకూర్, మహిళా సమాజ జిల్లా అధ్యక్షులు నిఖితా ఠాకూర్, పల్లవి ఠాకూర్, సుమన్ ఠాకూర్, ఝాన్సీ ఠాకూర్, జ్యోతి ఠాకూర్, నీతా ఠాకూర్, వికారాబాద్ జిల్లా నుంచి వివిధ గ్రామాల రాజ్ పుత్ సమాజ సమాజ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వరికి ఇల్లు అద్దెకు ఇవ్వరాదు



బంగారుపాలెం మే 9 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారు పాల్యం మండల పరిధిలోని ఎవరైనా కొత్త వారు వస్తే ఇల్లు అద్దెకు ఇవ్వరాదని బంగారుపాళ్యం ఎస్సై కే ప్రసాద్ తెలిపారు బాంగ్లాదేశీయులు కానీ నేత పశ్చిమ బెంగాల్ నుండి వచ్చేవారు గానీ ముఖ్యంగా హిందీ మాట్లాడేవారికి వారి పూర్వపురాలు తెలుసుకొని మండల కేంద్రంలో గాని మండలంలో గాని ఇల్లు ఇవ్వాలని పూర్తిగా వాళ్ళది ఆధార్ కార్డ్ ఇతర గుర్తింపు కార్డులు గుర్తించి వారికి సంబంధిత వారి ఎవరైనా ఉంటే అలాంటి వారికి మాత్రమే అద్దెకి ఇండ్లు ఇవ్వాలని బంగారుపాలెం ఎస్సై కే ప్రసాద్ తెలిపారు

# హనుమాన్ భక్తులు పాదయాత్ర

**శ్రీ హేమాచల లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న హనుమాన్ భక్తులు**

**సుమారు 15 కిలోమీటర్లు పాదయాత్ర**

మంగపేట మే 09 (విజన్ ఆంధ్ర) : మంగపేట మండలం



కమలాపురం లోని హనుమాన్ మాలదారణ స్వీకరించిన ఏడుగురు భక్తులు మల్లూరు హేమచల లక్ష్మినర్సింహా స్వామి దర్శనం కోసం శనివారం పాదయాత్ర చేసుకొంటు సుమారు 15 కిలోమీటర్లు వెళ్లి స్వామి వారి దర్శనం చేసుకొన్నారు. గ్రామంలోని భక్త హనుమాన్ ఆలయం నుండి లింగంపల్లి శ్రీనివాస్ రావు ,

కటికనేని ప్రఫుల్ రావు ఆధ్వర్యంలో సుమారు ఏడుగురు హనుమాన్ భక్తులు పాదయాత్రగా శనివారం బయలుదేరి వెళ్లి మొదట గుట్టమీద ఉన్న షికాంజనేయ దేవాలయం దర్శించుకొని ఆక్కడనుండి లక్ష్మి నర్సింహాస్వామి ని దర్శించుకొన్నారు.ఈ కార్యక్రమం లో స్వాములు యాస నాగేందర్, శ్రీరామ్ అశోక్, చందు,లక్ష్మణ్, ఆళ్ల సుధాకర్, గూడూరు రంజిత్ పాల్గొన్నారు.

# మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

బెల్లంపల్లి మే 9 విజన్ ఆంధ్ర : ఎండల తీవ్రత నేపథ్యంలో మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత శుక్రవారం బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సేవా దృక్పథంతో ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదాన శిబిరం నిర్వహించిన బైరెడ్డి ఫౌండేషన్

**- తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు నిమ్మరసం, మజ్జిగ పంపిణీ:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లామే9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో సాధారణ ప్రజలు, కార్మికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ బాయిరెడ్డి ఫౌండేషన్ సమాజ సేవలో భాగంగా, శనివారం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో మే 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా నిమ్మరసం, మజ్జిగ, ఆహారం పంపిణీ, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వేలాది మందికి అండగా నిలిచింది. చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ సహకారంతో గచ్చిబౌలిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వద్ద క్యాన్సర్ రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందికి సుమారు వెయ్యి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మహే బాయిరెడ్డి, హరి బాయిరెడ్డి స్థాపించిన బైరెడ్డి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఫెనోమ్ హ్యూమన్ రిసోర్సెస్, టాలెంట్ ఆక్విసిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి పేర్కొన్నారు.

# దేశ నిర్మాణానికి జనగణన కీలకం

**సెల్ఫ్ ఎన్యుమరేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. బోయిన్‌పల్లిలోని తన కార్యాలయంలో అధికారిక వెబ్‌సైట్ ద్వారా వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సమగ్ర సమాచారం అందినప్పుడే ప్రజల అవసరాలను సరిగ్గా గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. జనగణనలో పాల్గొనడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జనగణన నిర్వహణ విభాగం డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కంటోన్మెంట్ కార్యాలయ సూపరిండెంట్ వెంకటరమణ, రెవెన్యూ సూపరిండెంట్ నవాబ్, బీఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, అమీనుద్దీన్, భాగ్యనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం నిర్వహించిన బైరెడ్డి ఫౌండేషన్

**తీవ్ర ఎండల నేపథ్యంలో ప్రజలకు నిమ్మరసం, మజ్జిగ పంపిణీ**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లామే9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రతతో సాధారణ ప్రజలు, కార్మికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ బాయిరెడ్డి ఫౌండేషన్ సమాజ సేవలో భాగంగా, శనివారం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో మే 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా నిమ్మరసం, మజ్జిగ, ఆహారం పంపిణీ, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టి వేలాది మందికి అండగా నిలిచింది. చిరంజీవి ఐ, బ్లడ్ బ్యాంక్ సహకారంతో గచ్చిబౌలిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 300 మందికి పైగా ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బసవతారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్



ఇన్స్టిట్యూట్ వద్ద క్యాన్సర్ రోగులు, వారి కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందికి సుమారు వెయ్యి ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. మహే బాయిరెడ్డి, హరి బాయిరెడ్డి స్థాపించిన బైరెడ్డి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయం అని ఫెనోమ్ హ్యూమన్ రిసోర్సెస్, టాలెంట్ ఆక్విసిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి పేర్కొన్నారు.

# వేలేరు మండల కేంద్రంలో ప్రజా పాలన

**- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం**

వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలలో నీటిపారుదల శాఖ ఐఙు కిషన్ ప్రసాద్ గారి అధ్యక్షతన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం లో భాగంగా నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతులతో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీటిపారుదల శాఖ జుజు గౌరవ మంగిలాల్ మరియు వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు వేలేర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బిల్లా యాదగిరి , మరియుసర్పంచులు అశోక్ , మనోజ్ , శ్రీనివాస్ , రాజు, సమ్మయ్య , పాల్గొన్నారు ఈ సందర్భంగా జుజు మాట్లాడుతూ రానున్న ఆగస్టు మాసంలో వేలేరు మండలంలోని చెరువులో కుంటలు లిఫ్ట్ పనులు ద్వారా నీటితో నింపడం జరుగుతుందని, త్వరలో చెరువులు కుంటలలో నల్ల మట్టిని తీసి రైతులుకు అందివ్వడం జరుగుతుందని, వేలేరు శివారులోని పుల్లుగుట్ట నందు కుంటలో పైపులైన్ ద్వారా నీటిని



నింపాలని అధికారులను కోరిన వేలేరు సర్పంచ్ ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి కవిత ,నీటిపారుదల శాఖ ాజుం ముత్తు రామ్ రెడ్డి, శ్రీనివాస్ ,శ్రావణి, గార్లు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



గజ్వేల్ నియోజకవర్గం, 09 మే 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో జర్నలిస్ట్ బాలరాజు గౌడ్ స్వామి కుటుంబ సభ్యులతో స్వగృహంలో భక్తిశ్రద్ధలతో అహ్మదిపుర్ హనుమాన్ స్వామిలు మరియు స్థానిక భక్తులు గురు స్వామి భూపాల్ స్వామి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం దిగ్విజయంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి కి కుటుంబ సభ్యులతో భక్తులు పంచామృతాలతో అభిషేకించి ఆకు పూజ, అష్టోత్తర శతనామావళి వంటి కార్యక్రమాలను కన్నుల పండుగ నిర్వహించారు. అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా భక్త భజనలతో నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అల్పాహారం పాలు పళ్ళు వితరణ చేశారు. ఈ సందర్భంగా భూపాల్ స్వామి మాట్లాడుతూ హనుమాన్ స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, హనుమాన్ మాలధారణ శ్రేష్టమని, యువత దైవభక్తి సేవా భావం కలిగి ఉండాలని దైవనామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని హనుమాన్ మాలధారణ వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కుటుంబ సభ్యులు ఎల్లగౌడ్ బాలమణి , బాలరాజు గౌడ్, రేణుకా, నరేష్ గౌడ్, మానస, కృష్ణ గౌడ్, హనుమాన్ స్వామిలు కొండల్ రెడ్డి , ప్రభాకర్, మహేష్, నాగరాజు గౌడ్, పోశయ్య రాములు, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, మల్లేష్ గౌడ్, రవీందర్, భరత్ గౌడ్, సంపత్, రమేష్, నగేష్, నరేందర్, అరుణ్, బాలస్వామి, సుమన్, సందీప్, అజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు

# జాలిగామ గ్రామంలో ఘనంగా 'రైతు వారం' కార్యక్రమం



గజ్వేల్ నియోజకవర్గం, 09 మే 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'రైతు వారం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నీటిపారుదల శాఖ డిఈఈ భాస్కర్ గౌడ్, ఏఈఈ సుశాంత్, గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పొలాలకు సాగునీరు అందించే కాలువలు, చెరువుల నిర్వహణపై రైతులకు సమగ్రంగా వివరించారు. సాగునీరు వృథా కాకుండా చివరి ఆయకట్టు వరకు అందేలా గేట్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎత్తిపోతల పథకాలకు అవసరమైన మరమ్మత్తుల గురించి అధికారులు వివరించారు. కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న పూడికను తొలగించాలని, కంచె చెట్లు మరియు జమ్ము (తుంగ)ను తొలగించడం ద్వారా నీటి సరఫరా సాఫీగా జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా చెరువు కట్టలు బలంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కట్టల బలహీనతను గుర్తించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రగతి ప్రణాళిక ద్వారా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన పెరుగుతుందని, నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొమురయ్య, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బస్టాండ్ ఉన్న రోడ్డు మీదే ప్రయాణికుల అవస్థలు

## - యోదాను యోధులే ఏం. ఎల్. ఏ. లు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్మే.సి) 09:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కేంద్రం నుండి యోధాను యోధులైన స్వర్గీయ అర్గుల రాజారాం, సుశీల రాజారాం గడ్డం, (కాంగ్రెస్) మధుసూదన్ రెడ్డి(టి.డి.పి) కేఆర్ సురేష్ రెడ్డి (కాంగ్రెస్)నుండి మూడు సార్లుగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా కూడా పని చేసారు.ప్రశాంత్ రెడ్డి (టి.అర్. ఏస్)రెండు సార్లు ఏం.యెల్.ఏ గా ఎన్నికై గతంలో బి.అర్.ఏస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రోడ్లు భవనాలు శాఖ మంత్రిగా బాల్కొండ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిం చటం విశేషం.దేశస్వతంత్రం నుండి బాల్కొండ లో లేదు. ప్రయాణికులు రోడ్డు ప్రక్కనే నిలుచుని వివిధ ప్రాంతాలకు వేళ్ళు చున్నారు. బాల్కొండ కు నూతన బస్టాండ్ ను 25-02 -1991 పూర్వపు రోడ్లు భవనాల శాఖ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డి ప్రారంభించారు.అప్పట్లో బాల్కొండ ఏం.యెల్. ఏ గా కే.ఆర్. సురేష్ రెడ్డి ఉన్నారు బాల్కొండ బస్టాండ్ ప్రారంభించిన వారం రోజుల్లోనే బస్సులు బస్టాండ్ లోకి రావడం ఆగిపోయాయి, ఆ వారం లోనే కొందరు దోశీగలు బస్టాండ్ లోని బెంచీలు ఎత్తుకెళ్లారు, దాదాపు 34 సంవత్సరాల 10 నెలల పాటు (డిసెంబర్ 2024) బస్టాండు ఖాళీగానే ఉంది ప్రస్తుతము పశువులు సేద తీర్చు కుంటున్నాయి రాత్రుల్లో "విటులకు విహారి "కేంద్రంగా మారిపోయింది పక్కనే సి.సి రోడ్డు (క)మిషన్ భగీరథ రోడ్డు ఉంది ఇదే గుట్ట పైకి రాత్రుల్లో మద్యం ప్రియులకు అడ్డగా మారి పోయింది సి.సి రోడ్డుపైనే మద్యం బాటిళ్లు పగిలి పోయిన మనకు కనిపిస్తాయి ఇదిలా ఉండగా ఈ బస్టాండ్ కొరకు యుంచి నటువంటి భూములు అన్ని ప్రస్తుతము మార్కెట్ రేట్ ప్రకారం కోట్ల రూపాయల విలువగల భూములే,ఈ భూములపై ఓ రాజ"క్రియా" పార్టీకి చెందిన నాయకులు బస్టాండ్ భూములను కబ్జా చేయడానికి బస్టాండ్ ప్రారంభం కాకుండా అడ్డు వేస్తు న్నట్లు తెలుస్తుంది.

ప్రజల్లో ఆందోళన

బాల్కొండ బస్టాండ్ లోకి బస్సులు రాకుంటే ప్రజల సహకారంతో జాతీయ రహదారిని దిగ్బంధశీ చేస్తామని అల్లా కొండా ఖిల్లా పరిరక్షణ సమితి వారు ఆర్. టీ. సి ఉన్నత అధికాలకు హెచ్చరిస్తున్నారు.

# డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధుల్లో వివక్ష

## అన్ని వార్డులకు సమాన న్యాయం చేయాలని

## బీఆర్ఎస్ కౌన్సిలర్ల డిమాండ్

బెల్లంపల్లి మే 9 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీకి కేటాయించాల్సిన డీఎంఎఫ్టీ, సీఎస్ఆర్ నిధుల పంపిణీలో తీవ్ర వివక్ష జరుగుతోందని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపించారు. శనివారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మొత్తం రూ.15 కోట్ల నిధులు అందుబాటులో ఉండగా కేవలం రూ.1.90 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. అందులోనూ కేవలం 10 వార్డులకు మాత్రమే నిధులు మంజూరు చేయడం అన్యాయమన్నారు. ప్రత్యేకంగా 7వ వార్డుకు రూ.34 లక్షలు కేటాయించడం పక్షపాత ధోరణికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే ఈ పనులను రద్దు చేసి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వార్డ్ లలో పనులను మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ద్వారానే చేపట్టాలని కోరారు.
లేనిపక్షంలో కోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు.

అమృత్ పథకం కింద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి బెల్లంపల్లి ప్రజలకు తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.60 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని అన్నారు.

జాతికుంట చెరువు సమీపంలో నిర్మించాల్సిన వాటర్ ట్యాంక్ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు

అధికారులు తక్షణమే పనులు పూర్తి చేసి బెల్లంపల్లి ప్రజలకు గోదావరి నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చిన కేంద్రం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 9, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఐదేళ్ల తర్వాత కేంద్రం లేబర్ కోడ్స్‌ని అమల్లోకి తెచ్చింది. నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించిన వివరాలను ప్రచురించింది. వేతనాల కోడ్, 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రత కోడ్ 2020, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం -- పని పరిస్థితుల కోడ్ 2020 అనే నాలుగు కోడ్‌లు 2025 నవంబర్ 21 నుండి అమల్లోకి వచ్చాయి. 29 లేబర్ కోడ్లను సరళీకరించి నాలుగు కోడ్‌లుగా మార్చారు.

కాగా, నాలుగు కోడ్‌ల క్రింద ఉన్న నిబంధనలు ఇప్పుడు ప్రభుత్వ అధికారిక గెజెట్‌లో నోటిఫై చేయబడ్డాయని, దీనితో కార్మిక చట్టాల పూర్తి అమలు ప్రక్రియ పూర్తయిందని ఒక అధికారి పీటీఐకి తెలిపారు. నవంబర్ 21, 2025న కార్మిక చట్టాలు దేశ చట్టంగా మారినప్పటికీ, నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వివరణలు ఇవ్వలేదని ఆయన వివరించారు. భాగస్వాముల నుండి అభిప్రాయ సేకరణ కోసం ముసాయిదా నియమాలను డిసెంబర్ 30, 2025న ప్రచురించారు. చట్టపరమైన పరిశీలన తర్వాత వాటిని నోటిఫై చేశారు. కొత్త చట్టాలను పూర్తిగా అమలులోకి తీసుకురావడానికి నాలుగు కోడ్‌ల కింద నియమాలను తాజాగా ప్రచురించడం జరిగింది అని అధికారి తెలిపారు.

## పాము కాటుకు గురైన మహిళాకి
# సకాలంలో చికిత్స..
### మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి రవి నాయక్



మరిపెడ, విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రాంపూరం గ్రామానికి చెందిన రాంపెల్లి రచన (24) అనే యువతి శనివారం పాము కాటుకు గురైయ్యారు.వారి నివాస పరిసరాల్లో పని చేసుకుంటుండగా పాము కరిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన వారి కుటుంబ సభ్యులు ఆమెను మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.
స్థానిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, పాము కాటుకు గురైన బాధితురాలిని వెంటనే పరీక్షించి, అత్యవసరంగా యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెక్షన్ ఇచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగైన వైద్యం మరియు వైద్య పర్యవేక్షణ కోసం ఆమెను జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు ఆయన వెల్లడించారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.. డాక్టర్ రవి

ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా విషసర్పాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, అలాగే వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాము కాటుకు గురైనప్పుడు భయపడకుండా,నాటు వైద్యం వైపు వెళ్లకుండా నేరుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి సకాలంలో వైద్య సహాయం పొందాలని ఆయన కోరారు.

## బీజేపీ చలో పరేడ్ గ్రౌండ్ మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపు




దుద్యాల్, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర ): దుద్యాల మండలం నుంచి భారీగా కార్యకర్తలు తరలివెళ్లాలని పిలుపు ప్రధాని నరేంద్ర మోదీ గారి హైదరాబాద్ పర్యటన సందర్భంగా దుద్యాల మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లాలని దుద్యాల మండల అధ్యక్షుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నారాయణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెంకట్, మరియు జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ మణికంఠ గారు పాల్గొన్నారుప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. కార్యకర్తలు సమష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

దుద్యాల్, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర ): దుద్యాల మండల పరిధిలోని చిలుమూరు మైల్వార్ గ్రామ పరిధిలోని మామిడికుంట ఆంజనేయస్వామి దేవస్థానం లో శనివారం హనుమాన్ చాలీసా పారాయణం15వ వారం నిర్వహించడం జరిగింది మైలవరం గ్రామ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లోని గ్రామములోని యువకులు పెద్దలు భజన భక్తులు పాల్గొనడం జరిగింది



## తవణంపల్లి మండలంలో వెలసిన అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఉత్సవాలు

చిత్తూరు మే 9 విజనాంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం లో వెలసిన అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఉత్సవాలు ఈనెల 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు అతి వైభవముగా జరుపు బడునని ఆలయ చైర్మన్ ఏ రఘుపతి తెలిపారు ఈరోజు ఆలయ క్షేత్రములోని చైర్మన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సమావేశంలో ఆలయ బోర్డ్ నెంబర్లు తో ఏర్పాటు చేయడం జరిగింది ఈవిధ సమస్యల పైన ఈ సమావేశంలో చర్చించడం జరిగింది ముఖ్యంగా ఈనెల 11 వ తారీకు అంకురార్పణ 12వ తారీకు శ్రీ హనుమాన్ సహస్రనామ హోమం ప్రాకారోత్సవం 13 వ తారీకు వసంతోత్సవం జరుపుకోవడనని అలాగే ఆలయ స్థల పురాణం ఆంజనేయ స్వామి మహిమలు అర్ధగిరి వీరాంజనేయ క్షేత్రాన్ని దర్శించిన స్వామివారిని పూజించిన ఇక్కడ వనమూలికలతో ప్రవహించే వెలసిన సంజీవరాయణి పుష్కరిణి తీర్థం సేవించిన వారి దీర్ఘకాలిక వ్యాధులు శర్మ వ్యాధులు నయమవుతున్నాయని అలాగే మనోవాంఛలు కూడా నెరవేరతాయని ఈ విలేకరుల సమావేశం నందు చైర్మన్ రఘుపతి తెలిపారు అలాగే ఈ సమావేశానికి బోర్డ్ మెంబర్లు చైర్మన్ రఘుపతి



కార్య నిర్వహణ అధికారి ఈ మునిశేఖర్ బోర్డు ధర్మకర్తల మండలి సభ్యులు వినాయక ఎస్ సుబ్రహ్మణ్యం ఈ విభాగ శాస్త్రి కే శోభ ఎస్ శ్రీధర్ నాయుడు జి రాధిక ఏ గుణ కే భాగ్యలక్ష్మి డి ధనలక్ష్మి ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నేటి బహిరంగ సభలో ప్రధాని మోదీ బీసీలపై స్పష్టమైన ప్రకటన చేయాలి

**--బీసీ కుల గణనపై కేంద్రం సానుకూల నిర్ణయం ప్రకటించాలి.**
**--బీసీలను విస్మరిస్తే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఒక కలగానే మిగిలిపోతుంది.**
**---జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్.**

తాండూరు, మే 9 (విజన్ ఆంధ్ర) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు రానున్న నేపథ్యంలో బీసీల న్యాయబద్ధమైన హక్కుల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు, తాండూర్ బీసీ సంఘం కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. శాసనసభలు, స్థానిక సంస్థలు, ఇతర ఎన్నికల వ్యవస్థల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక



సబ్‌కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని సూచించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా బీసీ కుల గణనపై కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం ప్రకటించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని రాజ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. బీసీ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ దేశాన్ని నడిపించడం గర్వకారణమని పేర్కొన్న ఆయన, నేడు హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభలో తెలంగాణ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. బీసీల కోసం రాజకీయ ప్రకటనలు లేకుండా కేవలం డబుల్ ఇంజన్ సర్కార్" నినాదంతో ముందుకు వెళితే తెలంగాణలో అది కలగానే మిగిలిపోతుందని రాజ్‌కుమార్ అన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో 'స్పందన అండ్ కో' చార్టెడ్ అకౌంటెంట్ కార్యాలయం ప్రారంభం

**- పాల్గొన్న ఎఫ్డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి**

గజ్వేల్, 09 మే 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్‌లో స్పందన-శ్రీనాథ్ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'స్పందన అండ్ కో' చార్టెడ్ అకౌంటెంట్ కార్యాలయాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ పద్మా బాయి నర్సింగరావు, స్థానిక కౌన్సిలర్ మన్నే రూప వెంకటేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, బిఆర్ఎస్ నాయకులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావంతులైన యువత స్వయం ఉపాధితో పాటు నలుగురికి సేవలందించేలా ఇటువంటి కార్యాలయాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. చార్టెడ్ అకౌంటెంట్లు ఆర్థిక క్రమశిక్షణలో కీలక పాత్ర పోషిస్తారని, స్థానిక వ్యాపారవేత్తలకు, ప్రజలకు ఈ కార్యాలయం ద్వారా మెరుగైన సేవలు అందాలని వారు ఆకాంక్షించారు. స్పందన శ్రీనాథ్ దంపతులు తమ వృత్తిలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, గోలి మమత సంతోష్, అత్తెల్లి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, భాగ్యలక్ష్మి కనకసేన, కొలిచెలిమే భవాని కరుణాకర్, కోట బాబు, బొగ్గుల స్వప్న సురేష్, కప్ప మమతా పోచయ్య, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, సిఏ స్పందన శ్రీనాథ్, కుటుంబ సభ్యులు చండిక రమేష్, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

